పార్లమెంట్‌లో పోట్లాడేది బీఆర్ఎస్ ఎంపీలే..

మాట్లాడుతున్న ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు, వేదికపై ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర, కొండబాల, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

- నామా గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్
- కార్యకర్తలకు ఎల్లవేళ లా అందుబాటులో ఉంటాం
- సన్నాహక సమావేశంలో ఎంపీలు నామా, వద్దిరాజు, ఎమ్మెల్సీ తాతా మధు, జడ్పీ చైర్మన్ కమల్‌రాజు

ఎర్రుపాలెం, ఏప్రిల్ 15: 420 హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వర రావు అన్నారు. మండలంలోని జమలాపురం వాసిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబ శివరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, మాజీ ఎమ్మెల్యేలు కొండబాల కోటేశ్వరరావు, సండ్ర వెంక టవీరయ్యలతో కలిసి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల వారికి అనేక పథకాలు అందించామని, దేశంలోనే సాగునీరు, తాగునీరు సమృద్ధిగా సమకూర్చిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో అధికారం చేపట్టి ప్రజలను మోసం చేసిందని విమర్శిం చారు. కాంగ్రెస్ మోసపూరిత విధానాలపై విస్తృతంగా ప్రజల్లోకి తీసు కెళ్లి బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్లమెం ట్‌లో ప్రజా సమస్యలపై గళం ఇచ్చి కేంద్ర ప్రభుత్వంపై పోరాడి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే బాధ్యత ఒక్క బీఆర్ఎస్ పార్టీ మాత్రమే చేపడు తుందన్నారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తానని హామీ ఇచ్చారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్ని కల్లో ప్రజలు కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మి ఓటు వేసి ఇప్పుడు తాము మోసపోయామని బాధపడుతున్నారన్నారు. కాంగ్రెస్ చెప్పేది ఒక్కటి చేసేది ఒకటన్నారు. కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేసి నామా గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నామా గెలుపు ఒక మలుపు కావాలని ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజానికానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన కేసీఆర్‌కు ప్రజలంతా రుణపడి ఉండాలన్నారు. సమావేశంలో తాళ్లూరి జీవన్‌కు మార్, చావా రామకృష్ణ, శీలం కవిత, పంబి సాంబశివరావు, మూల్పూరి శ్రీనివాసరావు, మదన్మోహన్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

సత్తుపల్లి, ఏప్రిల్ 16: ఉపాధి లేక ఇబ్బం దులు పడుతున్న ఓ నిరుపేద కుటుంబా నికి సత్తుపల్లిలోని సుధా హెర్బల్ చారిట బుల్ ట్రస్టు ఫౌండర్ కొనకళ్ల సుధారాణి అండగా నిలిచారు. పట్టణానికి చెందిన షేక్ లాల్‌మియా దినసరి కార్మికుడు. కొద్ది రోజులుగా సరైన పని లేకపోవ డంతో ఇంటి వద్ద ఉండడంతో పూటగడ వడం కష్టమైంది. అతని పరిస్థితి తెలుసు కున్న సుధారాణి కుటుంబానికి నెలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు.

పండ్ల దుకాణం దగ్ధం

సత్తుపల్లి, ఏప్రిల్ 16: కల్లూరు పట్టణం లోని మెయిన్‌రోడ్‌లో రాజ్యలక్ష్మి సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్న షేక్ నజీర్ పాషా పండ్ల దుకాణం అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. తెల్లవారుజామున ఒక్కసా రిగా మంటలు చెలరేగి పండ్ల దుకాణం దగ్ధం కావడంతో పాటు పక్కనే ఉన్న టైర్ ఫంక్చర్ షాపు, కొలిమిదుకాణం, షోడా దుకాణం దగ్ధమైనట్లు బాధితులు తెలి పారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

పెనుబల్లి, ఏప్రిల్ 16: ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గాయం తిరుపతిరావు అన్నారు. మంగళవారం మండలంలోని తాళ్లపెంట గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో ఆయన ఉపాధి కూలీల సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్ర మంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తడికమళ్ల చిరంజీవి, ఆంజ నేయులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

శ్రీరామ నవమికి ముస్తాబైన రాముని ఆలయాలు

చింతకాని, ఏప్రిల్ 16 : నేడు జరగనున్న సీతారాములోరి కల్యాణ మహోత్సవానికి మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో ఆలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నాయి. రంగు రంగుల అలంకరణలు, విద్యుత్ దీపాల వెలుగు లతో కోందండ రామాలయాలు ఇక్కడ సిద్ధమవుతున్నాయి. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో గ్రామాల్లో అన్నదాన కార్య క్రమాలకు ఏర్పాట్లు చేశారు.

'ఓపెన్' పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి: డీఆర్‌వో

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 16: తెలం గాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి ప్రారంభమయ్యే ఓపెన్ టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్షలను పక డ్బందీగా నిర్వహించాలని డీఆర్‌వో రాజే శ్వరి సూచించారు. పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో ఐడీవోసీలో మంగళవారం నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓపెన్ టెన్త్ పరీక్షలకు 5 కేంద్రాల్లో 955 మంది విద్యార్థులు, ఓపెన్ ఇంటర్ పరీక్షలకు 5 కేంద్రాల్లో 1,108 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు వివరించారు. ఈ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు చెప్పారు. పరీక్ష కేంద్రా ల్లోకి సెల్‌ఫోన్ల అనుమతి లేదని స్పష్టం చేశారు. అధికారులు సోమశేఖరశర్మ, అరుణ, మద్దినేని పాపారావు, హనూక్, సైదులు, వెంకటేశ్వర్లు, బాబూరావు, శ్రీని వాసరావు, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

'రైతునేస్తం' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బోనకల్లు, ఏప్రిల్ 15: రైతులు 'రైతునేస్తం' కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిణి ముండ్లపాటి విజ యనిర్మల అన్నారు. మంగళవారం బోనకల్లు రైతువేదికలో జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, రైతులతో ఆమె ముఖాముఖి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారిణి మాట్లాడుతూ.. రైతులు తమ పొలాల్లో సేంద్రియ కార్బన శాతాన్ని పెంపొందించుకోవ డంపై యాసంగి వరి, మొక్కజొన్న పంటల కోత అనంతరం మిగిలిన వ్యర్థాలను నేలలో కలియదున్నడం ద్వారా నేలకు సేంద్రియ పదార్థం అందించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏడీఏ వెంకటేశ్వరరావు, ఏవోలు సర్వసుద్ధి సరిత, పల్లెల నాగయ్య, మందుల రాధ, డీఎన్.కే.శ్రీనివాసరావు, కొండూరు విజయభాస్కర్‌రెడ్డి, కాసర అనిల్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

తెలుగువారి ప్రాచీన నృత్యం కూచిపూడి

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 16: తెలుగువారి ప్రాచీన నృత్యం కూచిపూడికి దేశ, విదేశాల్లో ఆదరణ లభించడం గర్వకారణమని సత్తుపల్లి ఎంపీఐ యోగేంద్రసింగ్ జాదవ్ అన్నారు. మంగళవారం సాంప్రదాయ దుస్తు లతో జరిగిన నృత్య ప్రదర్శన పోటీల్లో పాల్గొన్న వారికి ఎంపీఐ ప్రశం సాపత్రాలతో అభినందించారు. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 15వ శతాబ్దంలో కూచిపూడి నృత్యం ప్రజాదరణ పొందడానికి కృషిచేసిన సిద్ధేంద్ర యోగి ఫాదర్ ఆఫ్ కూచిపూడిగా పేరు గడించడం అభినందనీయమన్నారు. కార్యక్ర మంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మామిళ్లగూడెం, ఏప్రిల్ 16: ఈ ఏడాది మార్చిలో పదో తరగతిలో ఉత్తీ ర్ణులైన ప్రతిభావంతులైన గ్రామీణ విద్యార్థులకు ఉచిత కార్పొరేట్ ఇంట ర్మీడియట్, ఎంసెట్ విద్యను అందించేందుకు ప్రభుత్వ గుర్తింపు పొందిన, పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన పేరు ప్రఖ్యాతలు కలిగిన జూనియర్ కళాశాలలు, విద్యాసంస్థల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ వీపీ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్రెష్, రెన్యూవల్ కోసం www.epasswebsite.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఈ నెల 18 నుంచి 27 వరకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

'అభ్యాసన'లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 16: ఖమ్మం గోపాలపురంలోని అభ్యాసన సీబీఎస్ఈ పాఠశాలలో మంగళవారం సాయంత్రం స్నాతకోత్సవం (గ్రా డ్యుయేషన్ డే)ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యా ర్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థు లకు అధ్యాపకులు స్నాతకోత్సవం పట్టాలను బహూకరించి అభినంద నలు తెలిపారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరిం చాయి. స్కూల్ డైరెక్టర్లు నాగేంద్రకుమార్, గొల్లపుడి రాంప్రసాద్, చైత న్యకృష్ణ, ప్రిన్సిపాల్ కవిత, ఏజీఎం విజయ్ పాల్గొన్నారు.

శిక్షణ సహాయ కలెక్టర్ బాధ్యతల స్వీకరణ

మామిళ్లగూడెం, ఏప్రిల్ 16: తెలంగాణ క్యాడర్‌కి కేటాయించిన ఐఏఎస్ మృణాల్ శ్రేష్ఠ ఖమ్మం శిక్షణ సహాయ కలెక్టర్‌గా ఖమ్మం ఐడీవోసీలో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. 2023 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన మృణాల్.. బీహార్ రాష్ట్రానికి చెందిన వారు.

నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు

రేపటి నుంచి 25 వరకూ నామినేషన్ల స్వీకరణ
అభ్యర్థులు అన్ని ధ్రువపత్రాలూ సమర్పించాలి
అధికారుల సమావేశంలో కలెక్టర్ వీపీ గౌతమ్

మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్, సీపీ సునీల్‌దత్

మామిళ్లగూడెం, ఏప్రిల్ 16: నామినేషన్ల ప్రక్రియను సక్రమంగా నిర్వ హించేందుకు అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఖమ్మం పార్ల మెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశించారు. నామినేషన్ స్వీకరణ ప్రక్రియకు తీసుకోవాల్సిన చర్యలపై సీపీ సునీల్‌దత్‌తోకలిసి ఐడీవోసీలో మంగళవారం ఏర్పాటుచేసిన అధి కారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల నామి నేషన్ల ప్రక్రియ ఐడీవోసీలోని ఆర్‌వో కార్యాలయంలో ఈ నెల 18 నుంచి 25 వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉంటుందని అన్నారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో పరి శీలించాల్సిన పత్రాలు, అభ్యర్థులకు అందించాల్సిన సూచనలు, ఎన్ని కల కమిషన్ మార్గదర్శకాలు తదితర అంశాలపై అధికారులు అప్రమ త్తంగా ఉండాలన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్య ర్థులు నామినేషన్ దాఖలు చేయడానికి ఒకరోజు ముందే ప్రత్యేకమైన బ్యాంకు ఖాతా ప్రారంభించాలని, స్క్రూట్నీ ప్రారంభం కంటే ముందే అఫిడవిట్ కరెక్షన్లు, డిపాజిట్ సొమ్ము, కుల ధ్రువీకరణ పత్రం తదిత రాలు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. స్క్రూట్నీ కంటే ఒకరోజు ముందే అభ్యర్థి ప్రతిజ్ఞ తీసుకోవాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు వీలుగా రిటర్నింగ్ అధికారి కార్యా లయం వద్ద సహాయక కేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బందో బస్తు విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉన్న తాధికారులు ఆదర్శ్ సురభి, మయాంక్‌సింగ్, యువరాజ్, మృణాల్ శ్రేష్ఠ, రాజేశ్వరి, ప్రసాదరావు, మురళీధర్‌రావు, శ్రీరామ్, అరుణ, మద న్‌గోపాల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లోకి అనుమతిలేదు

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఈ నెల18 నుంచి నామినేషన్లు స్వీక రించనున్నందున నిర్ణీత సమయంలో కలెక్టరేట్‌లోకి సాధారణ ప్రజలకు ప్రవేశ అనుమతి లేదని కలెక్టర్ తెలిపారు.

బందోబస్తు ప్రక్రియ పరిశీలన..

నామినేషన్ల ప్రక్రియకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ వీపీ గౌతమ్ సూచించారు. రిటర్నింగ్ కార్యాలయమైన ఐడీవోసీలో బందోబస్తు, భద్రత ఏర్పాట్లును మంగళవారం ఆయన స్వయంగా పరి శీలించి పలు సూచనలు చేశారు.

డిప్యూటీ మేయర్ భర్త బెదిరిస్తున్నాడు: వలీ

ఖమ్మం సిటీ, ఏప్రిల్ 16: కాంగ్రెస్ నాయకుడు, కేఎంసీ డిప్యూటీ మేయర్ భర్త ఎస్‌కే ముక్తార్ తనను బెదిరిస్తున్నాడని బీఆర్ఎస్ 4వ డివి జన్ ప్రధాన కార్యదర్శి షేక్ వలీ అన్నారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో మంగళ వారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ అనుమతులతో టెండర్ ప్రకారం మున్సిపాలిటీ పరిధిలో 2023లో షాపును అద్దెకు తీసుకొని తాను జీవనం సాగిస్తున్నట్లు తెలి పారు. అయితే, ఆ షాపును రద్దు చేయించానని, తక్షణమే వచ్చి తనను కలవాలని, లేకపోతే మరోలా ఉంటుందని, అంతు చూస్తానని ముక్తార్ తనను ఫోన్లో బెదిరిస్తున్నాడని వాపోయారు. కేవలం తాను పార్టీ మార లేదనే కక్షతో తన షాపు లీజును రద్దు చేయించేందుకు పూనుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. పరుష పదజాలంతో దూషిస్తున్న డిప్యూటీ మేయర్ భర్త ముక్తార్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

బాస్కెట్‌బాల్ జట్ల ఎంపికలు

ఖమ్మం సిటీ, ఏప్రిల్ 16: బాలురు, బాలికల విభాగంలో బాస్కెట్‌బాల్ జిల్లా జట్ల ఎంపికలు ఉత్సాహపూరితంగా జరిగాయి. ఖమ్మం పెవిలియ న్‌గ్రౌండ్‌లోని బాస్కెట్‌బాల్ ఇండోర్ స్టేడియంలో మంగళవారం సాయంత్రం ప్రారంభమైన పోటీలకు సుమారు 130 మంది క్రీడాకా రులు హాజరయ్యారు. అండర్ –18 కేటగిరీలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన వారిని ఎంపిక చేశారు. ఈ నెల 25 నుంచి 27 వరకు హైద రాబాద్ డీమీఎస్ పాఠశాలలో జరుగనున్న రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ పోటీలను బాస్కెట్‌బాల్ అసోసియే షన్ జిల్లా అధ్యక్షుడు విజయసారథి, బాధ్యులు ఆదినారాయణ, పీవీ రమణ, చంద్రకాంత్, అనూప్‌కుమార్ పర్యవేక్షించారు.

ఎన్నికల విధుల పట్ల అవగాహన ఉండాలి: కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, ఏప్రిల్ 16: ఎన్నికల విధుల పట్ల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ వీపీ గౌతమ్ సూచించారు. హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులకు ఐడీవోసీలో మంగళ వారం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదు పాయాన్ని, 85 ఏళ్లు పైబడిన వారికి, దివ్యాంగులకు హోం ఓటింగ్ సౌకర్యాన్ని ఎన్నికల సంఘం కల్పించిందని అన్నారు. పోస్టల్ బ్యాలె ట్‌ను మే 4 నుంచి 8 వరకు చేపట్టనున్నట్లు చెప్పారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు 115 పోలింగ్ కేంద్రాలు: కలెక్టర్

మామిళ్లగూడెం, ఏప్రిల్ 16: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లాలో 115 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేయనున్నట్లు ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. ఖమ్మం – వరంగల్ – నల్గొండ పట్టభద్రుల నియోజ కవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై నల్గొండ కలెక్టర్ హరిచందన.. ఖమ్మం, వరంగల్ జిల్లాల ఎన్నికల అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఖమ్మం నుంచి కలెక్టర్ వీపీ గౌతమ్ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో మొత్తం 83,600 పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని, వీరిలో 50,513 మంది పురుషులు, 33,083 మంది మహిళలు, నలుగురు ట్రాన్స్‌జెండర్లు ఉన్నారని వివరించారు.

స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన 'వద్దిరాజు'

పట్టువస్త్రాలు అందజేస్తున్న వద్దిరాజు

ఖమ్మం, ఏప్రిల్ 16: శ్రీరామన వమి సంద ర్భంగా ఆంజ నేయస్వామి వారికి రాజ్య సభ సభ్యుడు వద్దిరాజు రవి చంద్ర పట్టు వస్త్రాలు సమర్పించారు. ఖమ్మం నగరంలో మంగళవారం పర్య టించిన ఆయన.. రాపర్తినగర్‌లోని అభయాంజనేయ స్వామి ఆల యాన్ని సందర్శించారు. గోత్రమాలతో అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పట్టు వస్త్రాలు అంద జేసి శ్రీరామనవమి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. కాగా, ఆల యానికి వచ్చిన ఎంపీ రవిచంద్రకు ఆలయ అర్చకులు స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మేనిఫెస్టో పథకాలన్నీ అభూత కల్పనలే బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాగంటి

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 16: కాంగ్రెస్ ప్రభుత్వం అమలుసాధ్యం కాని మేనిఫెస్టోను ప్రకటించి రైతులను మోసం చేసిందని సత్తుపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమ యంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి నేటికీ అమలు సాధ్యం కాలేదని, రుణాల కోసం ఎదురుచూపులే మిగిలా యని విమర్శించారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం మీద అన్నివ ర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో నామా నాగేశ్వరరావును భారీ మెజార్టీతో గెలిపించేందుకు ఖమ్మం జిల్లా ప్రజలు సిద్ధమయ్యారని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పాలన ఎలా ఉందో గత ప్రభుత్వం ఎలా ఉందో ప్రజలు గమనిస్తున్నారని, కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అరాచకాలకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని తెలిపారు.

ఖమ్మం గోశాలకు పశుగ్రాసం తరలింపు ట్రాక్టర్ల ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 16: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపు మేరకు పశుగ్రాసాన్ని ట్రాక్టర్ల ద్వారా ఖమ్మం గోశాలకు తరలించే కార్య క్రమాన్ని మంగళవారం ఎమ్మెల్యే మట్టా రాగమయి జెండా ఊపి ప్రారంభించారు. గోశాలలో పశువులకు పశుగ్రాసానికి ఇబ్బందులు లేకుండా తొలి విడతగా సత్తుపల్లి ప్రాంతం నుంచి సీనియర్ నాయ కుడు చల్లగుళ్ల నర్సింహారావు సహకారంతో 50 ట్రాక్టర్ల పశుగ్రాసాన్ని పంపించామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చల్ల గుళ్ల నర్సింహారావు, చలసాని సాంబశివరావు, ఇమ్మనేని ప్రసాదరావు, గాదె చెన్నారావు, దొడ్డాకుల గోపాలరావు, కమల్‌పాషా, కొప్పుల నరేందర్‌రెడ్డి, రామ్మోహనరెడ్డి, టోపి శ్రీను, రైతులు పాల్గొన్నారు.

నేడే సీతారామచంద్రస్వామి వారి కల్యాణం

వైరారూరల్, ఏప్రిల్ 16: వైరా మండలం గొల్లపూడి గ్రామంలో ఉన్న శ్రీపులిగొండ లక్ష్మీనర్సింహాస్వామి దేవస్థానం నందు బుధ వారం శ్రీసీతారామచంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు అర్చకులు, భక్త మండలి, దేవదాయశాఖ మేనే జర్ ఎస్‌విడి.ప్రసాద్ పేర్కొన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు.

పెనుబల్లిలో..

పెనుబల్లి, ఏప్రిల్ 15: శ్రీరామనవమిని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా దేవాలయాల్లో సీతారామ కల్యాణం నిర్వహిం చేందుకు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. వేసవితాపం ఎక్కువగా ఉండడంతో భక్తులు కల్యాణం తిలకించేం దుకు నిర్వాహకులు చలువు పందిళ్లు ఏర్పాటు చేశారు.

జమలాపురం ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు

ఎర్రుపాలెం, ఏప్రిల్ 16: జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆల యంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు మంగళవారం కొనసాగాయి. స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవం అనంతరం రాత్రి జరిగిన శ్రీవారి తెప్పోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రాతః కాల అర్చనల అనంతరం నిత్యహోమం, అనుష్ఠానములు, అనం తరం శ్రీపద్మావతి అలివేలుమంగ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారికి విశేషంగా పుష్పయాగం నిర్వహించారు. సాయంత్రం స్వామివారు గరుడ వాహనంపై గిరిప్రదక్షిణ జరిపారు. కార్యక్ర మంలో ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఉప్పల జయదేవశర్మ, కే.విజయకుమారి, ఉప్పల శ్రీనివాస్, విజయదేవశర్మ, ఉప్పల శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్లు డైరెక్ట్‌గా వచ్చి చేసుకోవచ్చు వైరా సబ్ రిజిస్ట్రార్ కరుణ

వైరాటౌన్, ఏప్రిల్ 16: వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజి స్ట్రేషన్ చేయించుకునే వారు నేరుగా కార్యాలయంలో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, డాక్యుమెంట్ రైటర్‌ను ఆశ్రయించాల్సిన అవసరం లేదని వైరా సబ్ రిజిస్ట్రార్ కరుణ అన్నారు. మంగళ వారం ఆమె మాట్లాడుతూ.. సబ్ రిజిస్ట్రర్ కార్యాలయానికి సంబం ధించిన ఎలాంటి రిజిస్ట్రేషన్ అయినా అవి నేరుగా చేసుకునే విధంగా అవకాశం ఉందని, మధ్యలో ఎవరు వద్దకు వెళ్లి రిజిస్ట్రే షన్ చేయించుకోవాల్సిన అవసరం లేదన్నారు. సబ్ రిజిస్ట్రర్ కార్యా లయానికి సంబంధించి మేము అన్ని పనులు చేస్తామని, డాక్యు మెంటేషన్ మేమే చేయాలని ఎవరైనా చెప్పినా అలాంటి వారి మాటలు నమ్మవద్దని తెలిపారు.

ఎలక్షన్ కమిషన్ నిబంధనలు పాటించాలి

మధిర, ఏప్రిల్ 16: పార్లమెంట్ ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ నిబం ధనలు పాటించాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగ శవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణ మండపాలు, ప్రింటింగ్ యజమానుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కర పత్రాలు, పోస్టర్లపై తప్పనిసరిగా ప్రతుల సంఖ్య, ప్రింటింగ్ ప్రెస్ పేరు, సెల్‌నెంబర్, ప్రచారనకర్తల పేర్లు ఉండాలన్నారు. ప్రింటింగ్ వేసిన అనంతరం వాటిని తహసీల్దార్ కార్యాలయంలో సమర్పిం చాలని కోరారు. మధిర పట్టణంలో ఉన్న కల్యాణ మండపాలు అనుమతి లేకుండా ఎవరు సభలు, సమావేశాలు నిర్వహించవ ద్దని పేర్కొన్నారు. సభలు, సమావేశాలు నిర్వహించాలనుకుంటే తహసీల్దార్ కార్యాలయంలో అనుమతి తీసుకోవాలన్నారు. నిబం ధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో పట్టణంలోని ప్రింటింగ్ ప్రెస్ యజ మానులు, కళ్యాణ మండప యజమానులు పాల్గొన్నారు.

దరఖాస్తుల గడువు పొడిగింపు

సత్తుపల్లి, ఏప్రిల్ 16: సింగరేణి ఆధ్వర్యంలో సత్తుపల్లి గనుల ప్రభా వత ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్‌లో భాగంగా 38 కోర్సులపై శిక్షణ ఇస్తున్నట్లు కిష్టారం పీవో నర్సింహారావు మంగళవారం తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు పొడిగించినట్లు ఆయన తెలి పారు. డ్రోన్ టెక్నీషియన్, సెల్‌ఫోన్ టెక్నీషియన్, కంప్యూటర్ ట్రైనింగ్, ఎల్ఎంవీ డ్రైవర్ ట్రైనింగ్ తదితర కోర్సులతో పాటు మహి ళలకు ప్రత్యేకంగా టైలరింగ్, కాస్మోటోలజీ బ్యూటీషియన్, ఎంబ్రా యిడరీ కోర్సులు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు కిష్టారం జేవీఆర్ ఓసీపీ మైన్‌లో వీటీసీ వృత్తి శిక్షణా కేంద్రం లేదా సంక్షేమ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని, దరఖాస్తులు ఆన్‌లైన్‌లో 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఆక్రమణదారులపై ఏఎంసీ నజర్

చట్టపర చర్యలకు అధికారుల కార్యాచరణ
'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

ఖమ్మం వ్యవసాయం, ఏప్రిల్ 16 : ఖమ్మం వ్